




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రాజమహేంద్రవరం | మంగళవారం 20 జనవరి 2026 | I


# గోగినేని సేవలు భేష్

- మానవత్వంతో పేదలకు వైద్య సేవలు
- కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్
- గోగినేని శ్రీనివాస్ సత్యకుమార్ కు సత్కారం

**ఆత్రేయపురం, జనవరి 19 (ప్రభాత వార్త):** ఆపదలో ఉన్న వారికి అపన్న హస్తం అందిస్తూ, పేద రోగులకు అత్యుత్తమైన వైద్య సేవలు తమ వంతుగా మానవత్వంతో అందిస్తున్న కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ గోగినేని శ్రీనివాస సత్యకుమార్ సేవలు అభినందనీయమని ఆంధ్ర, తెలంగాణ లాయర్ అసోసియేషన్ అభినందించింది. సోమవారం మండల కేంద్రం ఆత్రేయపురంలో పాతపాటి రామాంజనేయరాజు, ముదునూరి మురళీకృష్ణ రాజు స్వగృహంలో గోగినేని శ్రీనివాస్ సత్యకుమార్ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను కొనియాడారు. రోగులకు అంకితభావంతో వారి రక్షణకు సహాయ సహకారాలు అందిస్తూ సామాజిక సేవలు చేయడాన్ని అభినందించారు. ప్రస్తుత కాలంలో వైద్యం మరింత ఖరీదుగా మారిన పరిస్థితుల్లో గోగినేని శ్రీనివాస సత్యకుమార్ తమ వంతుగా మానవత్వంతో వైద్యసేవలు అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ లాయర్ అసోసియేషన్ తరపున గోగినేని శ్రీనివాస్ సత్యకుమార్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గోగినేని సీతారాం ప్రసాద్ గోగినేని, న్యాయవాదులు నషీర్ బాగ్, షరియర్ అరిఫ్, జయప్రసాద్, జగదీష్, జె కె ప్రసాద్, సుహెల్ అల్ దయని పాల్గొన్నారు.



## దోపిడీకి పర్యాయపదం మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి.



**రావులపాలెం, జనవరి 19 (ప్రభాతవార్త) :** కలెక్షన్లు, కమిషన్లు కింగ్ ఎవరో నియోజకవర్గంలో ఎవరిని అడిగిన చెప్తారని, ఆత్రేయపురంలో పడవ పందాలు, నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాలు విజయవంతం కావడం చూసి తట్టుకోలేక జగ్గిరెడ్డి అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని అంబేద్కర్ కోనసీమ జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి అన్నారు. రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ సంబరాలను ప్రోత్సహించే సంస్కృతి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దని, సంబరాలును అడ్డుకునే సంస్కృతి చిర్ల జగ్గిరెడ్డి దని పేర్కొన్నారు. రావులపాలెంలో సంక్రాంతి సంబరాలు జరగకుండా అడ్డుకున్నది ఎవరని, వాడపల్లి దేవస్థానంలో లోటుపాట్లను గోరంతను కొండంతలు చేసి చూపి, గతంలో తను చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ఆయన పాటుపడుతున్నారని ఆరోపించారు. దేవస్థానంలో పనిచేసే నిరుద్యోగులు కోట్లకు పడగలెత్తారని ఆయన చేసిన ఆరోపణలుకు కట్టుబడి ఉండాలన్నారు, ఆ వ్యక్తులు ఎవరో వారు బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. దేశంలో పెద్ద గజదొంగ జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మరొక పెద్ద గజదొంగ చిర్ల జగ్గిరెడ్డి అని ఆరోపించారు. ఇది ఈ ప్రాంత ప్రజలందరికీ తెలిసిన విషయమేనన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధుల్ని చెంచాలంటూ అగౌరపరచడం ప్రతిసారి ఆయనకు అలవాటుగా మారిందని రాజకీయ ప్రత్యర్థుల్ని గౌరవించడం ముందు నేర్చుకోవాలన్నారు. తండ్రి వారసత్వంతో పదవులు పొంది, వారి పేరుని చెడగొట్టే రీతిలో జగ్గిరెడ్డి నియోజకవర్గానికి తలవంపులు తెస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో కంఠంశెట్టి శ్రీనివాస్, గనిశెట్టి వీరేష్ కాసా విజయ సాగర్, బండారు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి..
### ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం,జనవరి19,(ప్రభాతవార్త)** రైతు సంక్షేమమే ధ్యేయంగా పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎంఎలచవతీతీచ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి పశువైద్యశాల యందు వ్యవసాయ సహకార సంఘం, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పశువైద్యాధికారి డాక్టర్ పూర్ణిమ నాగలక్ష్మి ఆద్వర్యంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ భవాని ప్రసాద్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఉపసంచాలకులు డాక్టర్ కర్ణిడి మూర్తి,సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్ విజయ రెడ్డి, సొసైటీ చైర్మన్ నడింపల్లి వెంకట రామరాజు,సర్పంచ్ నక్క రాజారత్న నాగవాణి కృష్ణ ప్రారంభించారు. ఈ శిబిరం నందు ప్రదర్శించిన పుంగనూరు జాతి,ఆవులు, ఒంగోలు జాతి పశువులు,గిర్ జాతి,ముర్రా జాతి పశువులు,గుర్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. వివిధ రకాల పశుగ్రాసాలను ప్రదర్శించారు. మేలు జాతి పశువులను ప్రదర్శించిన సమనస గ్రామానికి చెందిన మంచిగంటి మణికంత, ఎద్దులను, గొర్రెలను ప్రదర్శనకు తీసుకువచ్చిన ఇందుపల్లి గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ను దుసాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎలచవతీతీచ మాట్లాడుతూ పాడి బాగుంటే పంట బాగుంటుంది. పంట బాగుంటే వంట బాగుంటుంది. వంట బాగుంటే ఆరోగ్యం బాగుంటుంది. ఆరోగ్యం బాగుంటే ఆలోచన బాగుంటుంది. ఆలోచన బాగుంటే దేశం బాగుంటుంది అని తెలిపారు. గ్రామాలు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వం పశు బీమా పథకాన్ని ప్రవేశపెట్టినదని తద్వారా కేవలం 300 రూపాయలు కడితే 30 వేలకు ఇన్సూరెన్స్ చేస్తున్నదని కావున ప్రతి రైతు ఈ ఇన్సూరెన్స్ పథకాన్ని వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డా.నారాయణరావు, డా. మాధురి, డా.కావ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**ప్రత్తిపాడు, జనవరి19(ప్రభాతవార్త )** ప్రత్తిపాడు జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన తలారి రవి (26) ప్రత్తిపాడు బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళుతుండగా స్థానిక జాతీయ రహదారిపై పోలవరం కాలువ వంతెన వద్ద ఎదురుగా లారీ వస్తుండడంతో బండిపై వెళుతున్న రవి పక్కకు తప్పిస్తుండగా వెనుక నుండి వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**హైవేపై బ్లాక్ స్పాట్లో బతికి బట్టకట్టాడు......**

జాతీయ రహదారిపై స్థానిక నరేంద్ర గిరి కొండ వద్ద బ్లాక్ స్పాట్లో ( హైవే కూడలి ) వద్ద సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు బతికి బట్టకట్టాడు. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా నారాయడుపాలెం గ్రామానికి చెందిన వై. మోహన్ శ్రీనివాసు పిఠాపురం మండలం దొంతమూరు గ్రామం అమ్మమ్మ ఇంటికి సంక్రాంతికి వచ్చాడు. పనిమీద ప్రత్తిపాడు వచ్చి నరేంద్ర గిది కొండ వద్ద హైవే కూడలిలో బండి మలుపు తిప్పుతుండగా హైవేపై వస్తున్న లారీ కిందకు బండి దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదంలో వాహనం నామరూపాలు లేకుండా లారీ కింద ఇరుక్కుపోయిన బాధితుడు స్వల్ప గాయాలతో బతికి బట్టకట్టాడు. ప్రత్తిపాడు జాతీయ రహదారిపై ఈ మధ్యన జరిగిన ప్రమాదంలో తరచూ మృత్యువాత పడుతున్న నేపథ్యంలో ఈ యువకుడు ఘోర ప్రమాదం నుండి తప్పించుకోవడంపై అందరూ అదృష్టవంతుడిగా మాట్లాడుకోవడం విశేషం.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద వర్గాలకు పెన్నిధి
### కొత్తపేట ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, జనవరి 20,(ప్రభాతవార్త)** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదవర్గానికి పెన్నిధిగా ఉపయోగపడుతుందని వైద్య సేవలు చేయించుకోలేని పేద మధ్యతరగతి వర్గాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూతను కల్పిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు అందని ద్రాక్షగా ఉండేదన్నారు తమకు కావలసినవారికి మాత్రమే రిలీఫ్ ఫండ్ అందజేసేవారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలందరికీ మేలు జరుగుతుందన్నారు అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన ముగ్గురికి(రెండు చెక్కులు ఒక ఎల్వోసీ) రూ97,339లు రావులపాలెం మండలానికి చెందిన ఇద్దరికి రూ2,21,845లు కొత్తపేట మండలానికి చెందిన 4 గురికి రూ 2,73,168లు ఆలమూరు మండలానికి చెందిన 8మందికి(6 చెక్కులు 2 ఎల్వోసీలు) రూ12,25,559లు మొత్తం 17 మందికి రూ18,17,911లు విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ టిడిపి సీనియర్ నాయకులు కంఠం శెట్టి శ్రీనివాసరావు గుత్తుల పట్టాభిరామారావు బండారు బుల్లి తాత మెర్ల గోపాలం కడలి భీమేశ్వరరావు ఒక్కపట్ల లచ్చి బాబు వనపర్తి బాబి స్వామి నాయుడు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## జడ్పీటీసీని పరామర్శించిన మాజీమంత్రి విశ్వరూప్



**మామిడికుదురు. జనవరి 19(ప్రభాతవార్త)** వైఎసచవతీతీచర్ సీపీ నేత మామిడికుదురు జడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబు తండ్రి రామ చంద్రరావు, పెదనాన్న మాజీ సర్పంచ్ కశిరెడ్డి వెంకటాచలం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో పితృ వియోగంతో బాధపడుతున్న అంజిబాబును సోమవారం మాజీమంత్రి పినిపే విశ్వరూప్,వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీను ,కటకంశెట్టి ఆదిత్య,పాశర్లపూడి గ్రామకమిటీ అధ్యక్షుడు చిక్కం బుజ్జిబాబు పరామర్శించారు. వెంకటాచలం, రామచంద్రరావు చిత్రపటాల వద్ద పుష్పాలు ఉంచి నివాళులు అర్పించారు. అంజిబాబును ఓదార్చారు.వారివెంట స్థానిక నేతలు పాల్గొన్నారు.

## జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం సద్వినియోగం చేసుకోవాలి



**గండేపల్లి జనవరి 19 (ప్రభాతవార్త):** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ ప్రగడ శ్రీనివాస్ సూచించారు. గండేపల్లి మండల పరిధిలో ఈ నెల 19 నుండి 31 వరకు ఉచిత పశు వైద్య శిబిరాలు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు గండేపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 30 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు , 70 పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ టీడీపీ ఇంచార్జ్ బొల్లంరెడ్డి రామక్రష్ణ,యలమాటీ కాశి,పైల వెంకన్న,మాగంటి బాబి పాడి రైతులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులకు పరీక్షలు

రామచంద్రపురం (కాజులూరు), జనవరి 19,(ప్రభాతవార్త): కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 21వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నైతిక మానవతా విలువలు పై పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. అలాగే 23 వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు పర్యావరణం విద్యపై పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తప్పకుండా విద్యార్థిని విద్యార్థులు అందరూ హాజరు కావలసిందిగా ఆదేశించారు...

## శ్రీ గౌరీ శంకరుల ఉత్సవాలకు రూ.25 వేలు విరాళం..
### ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ మురళి కృష్ణంరాజు



**ప్రత్తిపాడు,జనవరి19(ప్రభాతవార్త)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహించే శ్రీ గౌరీ శంకరుల 89వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమానికి ప్రతిపాడు నియోజకవర్గ వైసీపీ నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణం రాజు సోమవారం రూ. 25 వేలు విరాళం శ్రీ గౌరీ శంకరుల ఉత్సవ కమిటీకి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో గడిచిన 89 సంవత్సరాలుగా గౌరీ శంకరుల ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామంలో శాంతిని నెలకొంటుందన్నారు. అలాగే పౌరాణిక, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహణతో కళాకారులకు తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,బలిజి వీర్రాజు,కంటపరెడ్డి వీర్రాజు,జనపరెడ్డి ముసలయ్య,చెన్నాడ రాజు ,దండ చిన్నారావు,మట్ట లక్ష్మణరావు,మంతెన రమణ,పిట్టి లోవరాజు,గరగ లోవరాజు,ఇనుపకుర్తి వీరబాబు,మట్ట లోవరాజు,జువ్వల శివ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**సీతానగరం, జనవరి 19,(ప్రభాత వార్త) :** మండల కేంద్రంలోని శెట్టిబలిజపేటలో పేదూరి చిట్టిబాబు అనే యువకుడిపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ రేలంగి శ్రీనివాస్ తెలిపారు. వివరాల ప్రకారం సోమవారం ఉదయం చిట్టిబాబు ఆ ప్రాంతానికి వెళ్లగా.. తన కుమార్తెతో అసభ్యంగా ప్రవర్తించావంటూ అంచూరి రామకృష్ణ అనే వ్యక్తి అతడిపై దాడి చేసి టెలిఫోన్ స్తంభానికి కట్టేశాడు. బాధితుడు చిట్టిబాబు ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## ఉపాధ్యాయుల డిఎ ఏరియర్ వెంటనే జమ చెయ్యాలి.
### ఎస్టియు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు.



**కడియం, జనవరి 19( ప్రభాతవార్త )** మండల విద్యా శాఖా అధికారులు మరియు అకౌంటెంట్ లు ఉపాధ్యాయులకు డి.ఎ, ఏరియర్ వెంటనే జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ రావు డిమాండ్ చేశారు. మండల విద్యా వనరుల శాఖ అలసత్వం వలనే ఉపాధ్యాయులు నష్టం కలిగిందని ఆయన ఆరోపించారు. మండలం లో ఏ బిల్లులు ఆగకుండా చూసే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టియు జిల్లా అదనపు కార్యదర్శి దాసరి శివ, మండల అధ్యక్షులు సబ్బతి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ షరీఫ్, ఆర్థిక కార్య ఎశీదర్శి సబ్బతి అబ్బులు, మహిళా అధ్యక్షురాలు బద్దె ఇందిర, శ్రీకాంత్, అలీ, సారిక కృష్ణవేణి, భారతీ, వరలక్ష్మీ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి లో పాల్గొన్న ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త):** మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమంలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ పాల్గొన్నారు. జనవాణి కార్యక్రమం లో రాష్ట్రము లోని వివిధ ప్రాంతాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించారు, ప్రజలు చెప్పిన సమస్యలను నమోదు చేసుకుని, తక్షణ పరిష్కారం కోసం వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో రాష్ట్ర నాయకురాలు అనిత , గండి చిరంజీవి , లీగల్ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి హోమం



పి గన్నవరం మండలం జనవరి 19 (ప్రభాతవార్త) అయినాలారీపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు . గుత్తుల చంటి బాబు నివాసంలో గణపతి హోమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు . గిడ్డి సత్యనారాయణ . హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని గణపతి స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే . మాట్లాడుతూ, ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి, కూటమి ప్రభుత్వ విజయాల కోసం ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోమ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.

## సురక్షిత గమ్యానికి నియమాలు పాటించాలి : ఎంవిఐ శ్రీనివాస్



శంకవరం , జనవరి 19 ప్రభాతవార్త సురక్షితంగా గమ్యాన్ని చేరడానికి ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని తద్వారా ప్రాణ రక్షణ పొందవచ్చుని శంకవరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని కత్తిపూడి జాతీయ రహదారిపై సోమవారం ద్విచక్ర వాహనదారులు కారు నడిపే వారికి రిఫరల్ స్కూల్ విద్యార్థులచే అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం వి ఐ శ్రీనివాస్ రోడ్డు సేఫ్టీ అధికారిని బి కాంతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కారు సీటు బెల్టు తప్పనిసరని తొందరపాటు వద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి నడపవలెనని తెలిపారు. వాహన చోదకులు రహదారి నియమాలపై పూర్తి స్థాయిలోఅవగాహన కల్గి ఉండాలన్నారు. డ్రైవింగ్ సమయంలో పాటించాల్సిన నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. మద్యం సేవించి, సెల్ఫోన్ వాడుతూ వాహనాలు నడపురాదన్నారు. కుటుంబ క్షేమాన్ని గులాబీ పూలతో గుర్తు చేస్తూ హెల్మెట్ ధరించిన వారికి కూల్ డ్రింక్స్ తో అభినందించి, వాహనదారుడితోపాటు వెనుక కూర్చొనే వారు సైతం హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించారు. అంతే కాకుండా స్కూల్ విద్యార్థుల తల్లి తండ్రులను బంధువులను స్నేహితులను నియమాలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిఫరల్ డైరక్టర రవీంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



యు.కొత్తపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త): మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి శ్రీమన్నారాయణ అన్నారు . మండలంలోని అమీనాబాదు, అమరవల్లిలో సోమవారం పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. 86 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ నెల 28తేదీ వరకు శిబిరాలు కొనసాగుతాయన్నారు.

## శ్రీ భారతీలో అక్షరాభ్యాస మహోత్సవం.. -- కరస్పాండెంట్ సుంకర వీరబాబు



ప్రత్తిపాడు,జనవరి19(ప్రభాతవార్త) ప్రత్తిపాడు మండలం వొమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ లో ఈనెల 23న 10 వ అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని శ్రీ భారతి విద్యాసంస్థ కరస్పాండెంట్ సుంకర వీరబాబు తెలిపారు. అక్షరాభ్యాసం మహోత్సవంలో పరిసర గ్రామాల తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకురావాల్సిందిగా ఆయన కోరారు.వేదపండితులచే శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ సరస్వతిదేవిలను పూజించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు. శ్రీ భారతి అక్షర స్వీకార మహోత్సవంలో పాల్గొనవలసిందిగా కోరారు. ఉదయం 7 నుండి మధ్యాహ్నం వరకు నిర్వహిస్తారని అనంతరం అన్న ప్రసాద వితరణ చేస్తామన్నారు.

# ముద్రగడతో వైసిపి నేత రమణారావు భేటీ



అమలాపురం, జనవరి19, (ప్రభాతవార్త) మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ను ఆయన కుమారుడు ముద్రగడ గిరిబాబును సోమవారం కిర్లంపూడి లోని ఆయన స్వగృహంలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు కుంచే రమణారావు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పద్మనాభంను ఆ కుమారుడు గిరిబాబు లను దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ గత వైసిపి ప్రభుత్వ సంక్షేమాన్ని గుర్తుచేస్తూ సంక్షేమ పాలన అందించేందుకు మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ముద్రగడ తనను కలిసిన నాయకులకు సూచించారు. ముద్రగడను కలిసిన వారిలో వైసిపి స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కుడుపూడి భరత్ భూషణ్,వేగిరాజు సాయిరాజు, తోట శ్రీను,బెజవాడ సత్తిబాబు, సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఉప్పలగుప్తం మండల వైసిపి ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, నక్కా సంపత్, దేవరపల్లి నరేష్,నేరేడుమిల్లి శ్రీనివాసరావు,ఎం?. వినోద్, పరమట రాజేష్, ముత్తాబత్తుల గణేష్ తదితరులు ఉన్నారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న సత్యం,రిశ్వంత్ రాయ్



కె గంగవరం, జనవరి 19, (ప్రభాతవార్త): గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత సత్యం,ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పశుసంవర్ధక శాఖ ఏడి ఒ రామకృష్ణ, కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతు కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, పశు వ్యాధుల నివారణకు ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు ఎంతో అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు సకాలంలో వైద్య సేవలు అందకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆ సమస్యకు పరిష్కారంగా కూటమి ప్రభుత్వం ఈనెల 19 నుంచి 31 వరకు పశు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ శిబిరాల ద్వారా పశువులకు ఉచిత వైద్య పరీక్షలు, టీకాలు, మందుల పంపిణీ, పోషకాహారంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పశు ఆరోగ్య శిబిరాల వల్ల పశువుల మరణాలు తగ్గి, పాల ఉత్పత్తి పెరిగి, రైతుల ఆదాయం గణనీయంగా వృద్ధి చెందుతుందని వివరించారు. భవిష్యత్తులో ప్రతి గ్రామాన్ని కేంద్రంగా చేసుకుని పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో అండగా నిలుస్తామన్నారు. పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణ మాట్లాడుతూ పశు సంరక్షణ కోసం ప్రభుత్వం ఈ ఉచిత శిబిరాలు నిర్వహిస్తోందని పాడి సంపద కలిగి ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, సొసైటీ చైర్మన్ సలాది సీతారాం, ఎంపీటీసీ సలాది అనంతలక్ష్మి వెంకటేశ్వరరావు (ఎర్రిబాబు), సర్పంచ్ సూర్య కళావతి వెంకన్న, ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు, కూటమి పార్టీ నాయకులు, వైద్య అధికారులు నాగ శ్రావని, సురేష్ బాబు, సింధు బాబు, వీరబాబు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 125 పశువులకు వైద్యం అందించగా, 72 మంది రైతులు లబ్ధిపొందారు.ఈ కార్యక్రమానికి తన వంతు సహాయంగా తోట వెంకన్న సుమారు రూ"15000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## ఆత్మ కమిటీ అధ్యక్షులుగా ముదునూరు వెంకటరాజు...



ఆత్రేయపురం, జనవరి, 19(ప్రభాత వార్త) ఆత్రేయపురం ఆత్మా సంక్షేమ సొసైటీ అధ్యక్షులుగా ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్) నియమించినట్లు ఆత్మ అధ్యక్షులు డాక్టర్ వేగేశ్న తమ్మి రాజు తెలిపారు. వేగేశ్న చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వేగేశ్న రామకృష్ణంరాజు స్వగృహంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులను ఉద్దేశించి అధ్యక్షులు తమ్మిరాజు మాట్లాడుతూ ఆత్మ స్థానిక కమిటీ అధ్యక్షులుగా వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజును సభ్యుల ఆమోదంతో నియమిస్తున్నట్లు ఆత్మ సంక్షేమ సొసైటీ గతంలో జరిగిన ఎగ్జిక్యూటివ్ సమావేశాలు నిర్ణయాలను సభ్యులకు తెలిపి ఆమోదం కోరారు. ఆత్మ సంక్షేమం సొసైటీ మండల గ్రామాల్లో పెద్ద ఎత్తున పనిచేయడానికి నియమిస్తున్నట్లు తెలిపారు. ఆత్రేయపురం గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రధానంగా అత్యంత పురాతనమైన సుమారు 350 సంవత్సరాల పరువు నిర్మించిన శివకేశుల ఆలయాలు శిథిలం కావడంతో నిర్మాణానికి విరాళాలు సహకారంతో దేవాదాయ శాఖ ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సభలో పాల్గొన్న ప్రముఖుల ఆత్మ అధ్యక్షులు డాక్టర్ వేగేశ్న తమ్మి రాజు, డాక్టర్ వేగేశ్న రామకృష్ణంరాజు, కల్నల్ బులుసు ఎస్సార్, ఎం కామేశ్వరి, వడలి మెడికల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో పదవి విరమణ చేసిన ఎగ్జిక్యూటివ్ బాలాజీ, ముక్కువల్లి శ్రీరామచంద్రమూర్తి, అయ్యాగారి కట్టుంగ వెంకట రామయ్య జమిందార్, కుమార్తె కామేశ్వరి లను, సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం ఆత్మ చాప్టర్ అధ్యక్షురాలు ఉద్దరాజు విజయలక్ష్మి, ఆత్మ జాయింట్ సెక్రెటరీ సిహెచ్ చిన్న వెంకటరాజు, కార్యవర్గ సభ్యులు మంతెన ఆనందరాజు, స్థానిక ప్రముఖులు ఆత్మ సంక్షేమ సొసైటీ సభ్యులు డాక్టర్ సి హెచ్. వి. సుబ్బరాజు, అయ్యగారి సుబ్బారావు, ఎం సోమరాజు, గోరింట వెంకటరాజు, విశ్వనాధరాజు, శివాజీ రాజు, జంపన కృష్ణంరాజు, గాదిరాజు ప్రసాద్ రాజు, వేగేశ్న శ్రీను, ఆలయాల చైర్మన్లు ప్రసాదరాజు, పులవర్తి కాశి, పాల్గొన్నారు.

# మెట్టినింటికి మారెమ్మ అమ్మవారు...

### పసుపు కుంకుమ లతో సాగనంపిన ఆడపడుచులు...



ఆత్రేయపురం, జనవరి, 19,(ప్రభాత వార్త) మండల పరిధిలో ఉచ్చిలి గ్రామ దేవత మారెమ్మ అమ్మవారు, వసంతవాడ దేశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ పునస్కరించుకుని సోమవారం గ్రామ దేవత మారెమ్మ అమ్మవారికి గ్రామ ఆడపడుచులు ప్రత్యేక పూజలు నిర్వహించి చలివిడి పానకాలు పసుపు, కుంకుమలతో చీర శారీలతో మొక్కులు తీర్చుకున్నారు.గ్రామ ఆడపడుచులు మారెమ్మ అమ్మవారిని పుట్టింటి నుండి మెట్టినింటికి వివిధ వేషాధారణాలు, డప్పు వాయిద్యాలు గరగ నృత్యాలతో ఘనంగా సాగనంపారు. అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ఆడపడుచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి సంబరంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి..



అంబాజీపేట,జనవరి 19, (ప్రభాతవార్త): మండలంలోని వాకలగరువు గ్రామంలో స్థానికుల ఆధ్వర్యంలో నిర్వహించిన వీరన్నబాబు సంబరంలో పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొని పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబు, ఎంపీటీసీ వాకపల్లి దొరబాబు,ఉప సర్పంచి దిగుమర్తి చిట్టిబాబు, నాయకులు మైపాల తాతాజీ, నిమ్మకాయల నరసింహారావు, వాకపల్లి శ్రీను,పేరాబత్తుల రాజు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరంను ఘనంగా నిర్వహించారు.

## శ్యామలా నవరాత్రులు ప్రారంభం..



అంబాజీపేట,జనవరి 19, (ప్రభాతవార్త): అంబాజీపేట పెద్దవీధి శివారు శ్యామలానగర్లో వేంచేసియున్న శ్రీ వీణా శ్యామలాంబ సమేత చంద్రశేఖరస్వామి వారి ఆలయంలో సోమవారం నుండి ఈ నెల 27 వరకు శ్యామలా నవరాత్రులను నిర్వహిస్తున్నట్లు ఆలయ భక్త బృందం తెలిపారు. ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు కుంకుమ పూజలు నిర్వహించనున్నా మన్నారు.28న అమ్మవారిని హంస వాహనంపై గ్రామోత్సవం నిర్వహించనున్నామన్నారు. పూజలు అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేయనున్నామని ఆలయ భక్త బృందం సభ్యులు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక



శంఖవరం, జనవరి 19, (ప్రభాతవార్త) శంఖవరం పర్వత సత్యనారాయణమూర్తి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా జరిగింది. 1996-97 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా సుదూర ప్రాంతాల్లో జీవనం కొనసాగిస్తున్న తన చిన్ననాటి స్నేహితులను కలుసుకోవాలనే దృఢ సంకల్పంతో ఏకమై అందరూ కలుసుకొని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని రేగడమిల్లి ప్రదీప్ శర్మ, సాయి శర్మలు గురువందనంతో మొదలుపెట్టి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు రేలంగి రామారావు, పర్ల రాముడు, కొండమూరి జయబాబు, ఇతరు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటి చదువు ఎంతో విలువలు, వినయాన్ని, సంస్కారాన్ని నేర్పేవని, ఈనాటి చదువు క్వాంటిటీతో ముడిపడి ఉందని, డబ్బు ఉన్న వాళ్లకే నాణ్యమైన విద్య అన్నట్లుగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అనాటి విద్యార్థులైన మీతో ఇలా సంతోషంగా గడపడం మాయొక్క ఆయుష్ కూడా పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులంతా మధ్యాహ్న భోజనాల అనంతరం ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒక్కసారిగా ఆనాటి విద్యార్థుల్లా మారిపోయి ఎంతో సంతోషంగా ఆటపాటలతో గడిపి ఆనందంతో పొంగిపోయి ఆస్తులు, బంధువుల కంటే స్నేహం గొప్పదని అన్నారు. ఆనాటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పాదాభివందనాలతో విద్యార్థులంతా తమ గురుభక్తిని చాటుకున్నారు. విద్యార్థుల సమ్మేళనానికి, ఉపాధ్యాయులు కలయికకు దృఢ సంకల్పంతో నాంది పిలుపుని అడపా విష్ణుకుమార్ మరియు అతని టీఎంను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

# క్షేమంగా ఇండియాకి చేరిన మహిళ



అమలాపురం కలక్టరేట్, జనవరి 19,ప్రభాతవార్త ఖతార్ దేశంలో ఉపాధి నిమిత్తం వెళ్లి ఇటీవల ఇబ్బంది పడి కలెక్టర్ వారి చొరవతో స్వదే శానికి కు క్షేమంగా చేరుకున్న పి. వెంకటలక్ష్మి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను కలిసి సోమవారం తమ కృతజ్ఞతలు తెలుపు కున్నారు. జిల్లా కలెక్టర్ ఆమెతో ఖతార్ లో ఎదుర్కొన్న ఇబ్బందులు సంఘటన పూర్వా పరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆమె తన బాధ చెప్పుకుంటూ అక్కడ ఎంత బాధ పడిందో, స్వదేశానికి వచ్చే ప్రయత్నం చేస్తే అక్కడివారు రూ 2 లక్షలు కట్టమన్నారని కడితే గాని పంపమని చెప్పడంతో ఖతార్ దేశంలో తన సోదరి ద్వారా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ గురించి తెలుసుకుని తన సోదరుణ్ణి కోనసీమ వలసదారుల కేంద్రానికి పంపించి సంప్రదించగా కెసిఎం బృందం సమస్యను తెలుసుకుని భారత రాయబార సంస్థతో సంప్రదింపులు జరిపి క్షేమంగా స్వదేశానికి తీసుకొని రావడం జరిగిందని చెప్పారు, జిల్లా కలెక్టర్ ఈ కేసీఎం ఏర్పాటు చేయడం మాలాంటి ఇతర దేశాల్లో ఇబ్బందులు పడు తున్నటువంటి అనేక మందికి ఆపన్న హస్తం అందించి ఆపద్బాంధవుడుగా శ్రీరామ రక్షగా నిలిచిందని కన్నీటి పర్యంతమై జిల్లా కలెక్టర్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు ఆమె తెలిపింది. ఈ కార్యక్ర మంలో మేనేజర్ గోళ్ళ రమేష్,కె సత్తిబాబు, సఫియా, దుర్గ పాల్గొన్నారు

## ఆదిత్యలో 23న సామూహిక అక్షరభ్యాసం



గండేపల్లి జనవరి 19 (ప్రభాతవార్త): స్వస్తి శ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సరం మాఘ మాసం శుద్ధ పంచమి 23 వ తేదీ శుక్రవారం వసంత పంచమి సరస్వతీ దేవి జన్మదినోత్సవం సందర్భంగా ఆదిత్య విశ్వవిద్యాలయం సూరంపాలెం లో కొలువై యున్న "శ్రీ జ్ఞాన సరస్వతి దేవి" ఆలయ ప్రాంగణంలో "సామూహిక అక్షరాభ్యాసాలు" నిర్వహించబడునని ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మెన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు.సామూహిక అక్షరాభ్యాసాలు ప్రసాద వితరణ సాయంత్రం సామూహిక కుంకుమార్చన, అమ్మవారి సహస్రనామార్చన, నీరాజన మంత్రపుష్పము, ప్రసాద వితరణ కావున యావన్మంది భక్తులు ఈ సదావకాశం వినియోగించుకుని మీ పిల్లలకు సరస్వతి దేవి కృపాకటాక్షం కలగాలని కోరారు.అమ్మ అనుగ్రహముతో అఖండ మేధస్సు,విద్య,ఆరోగ్యాన్ని పొంది అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు.మీ చిన్నారుల బంగారు భవిష్యత్ ను ఆకాంక్షిస్తూ చేయు అక్షరాభ్యాస కార్యక్రమానికి జ్ఞాన సరస్వతి ఆశీస్సులతో పాటు జ్ఞాన బ్రహ్మ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి దంపతుల దివ్య ఆశీస్సులతో ప్రసాదాలు అందించబడునని తెలిపారు.వివరాలకు పెండ్యాల చక్రవర్తి 7731886664 సంప్రదించాలన్నారు.

## చిరుకూరి కుటుంబానికి మంత్రి దుర్గేష్ పరామర్శ.



కడియం, జనవరి 19 (ప్రభాతవార్త) మండలంలోని కడియం గ్రామంలో ఇటీవల మృతి చెందిన శతాధిక వృద్ధురాలు చిలుకూరి బాపయమ్మ కుటుంబాన్ని సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించారు. ఏబాపయమ్మ కుమారుడు, జనసేన నాయకులు చిలుకూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దివంగత బాపయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కడియపులంక సొసైటీ అధ్యక్షులు గట్టి నరసయ్య, మండల టిడిపి అధ్యక్షులు వెలుగు బంటి నాని, మాజీ సర్పంచ్ పుల్లా రామారావు, ప్రముఖ న్యాయవాది తోరాటి వసంతరావు, ఎంపీటీసీ నాగిరెడ్డి సూర్య రామకృష్ణ, మార్గాని ఏడుకొండలు, వట్టికూటి ప్రసాద్, కొప్పిశెట్టి శ్రీను, మర్రిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కన్వీనర్ గా సానబోయిన



మామిడికుదురు.జనవరి 19(ప్రభాతవార్త) భారతీయ జనతా పార్టీ కోనసీమ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా పాశర్లపూడి గ్రామానికి చెందిన సానబోయిన సత్యనారాయణను నియమించారు.దీనికి సంబందించి జిల్లా బీజేపీ మోర్చా అధ్యక్షులు పసుపులేటి మహాలక్ష్మిరావు సోమవారం ఆదేశాలు జారీచేశారు.సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ ను మరింత బలోపేతం చేస్తానని సత్యనారాయణ తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం దేశంలో చేస్తున్న అభివృద్ధితో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పధకాలపై విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తానన్నారు.

## లూటుకుర్రులో ఉచిత పశువైద్య శిబిరం.



మామిడికుదురు. జనవరి19 (ప్రభాతవార్త) మామిడికుదురు మండలం లూటుకుర్రు గ్రామంలో సోమవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని పి.గన్నవరం నియోజక వర్గం సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షులు లూటుకుర్రు గ్రామ సర్పంచ్ అడబాల రామ సత్యనారాయణ మూర్తి(తాత కాపు) ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాడి పశువులకు గర్భకోశవ్యాధులకు పరీక్షలు చేసి పేడ, రక్త పరీక్షలు నిర్వహించి నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి 31 వరకు జరిగే ఈ పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో వార్డు సభ్యుడు ఆంజనేయులు,డా.నితిన్ ,ఎ.శేషు, తేజ,కిషోర్, మోహన్,పాడి రైతులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



సీతానగరం, జనవరి 19, (ప్రభాతవార్త) : మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను రుడా చైర్మన్, తెదేపా జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి సోమవారం పంపిణీ చేశారు. సింగవరం, చినకొండేపూడి, రఘుదేవపురం, కాటవరం, బొబ్బిలంక గ్రామాల్లో పర్యటించిన ఆయన, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా ఈ చెక్కులను అందజేశారు. చెక్కులను అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు బొడ్డు వెంకటరమణ చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ను దర్శించుకున్న ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు దంపతులు.



ఆత్రేయపురం, జనవరి 19,(ప్రభాత వార్త ) : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామివారిని ముమ్మిడివరం నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) కుటుంబ సభ్యులు శ్రీ స్వామి వారి ఆలయంలోఅష్టోత్తరనామార్చన పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు , డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు స్వామి వారి ప్రసాధములు చిత్రపటాన్ని అందజేశారు.

## అర్జీలను సకాలంలో పరిష్కరించాలి...కలెక్టర్



అమలాపురం కలక్టరేట్, జనవరి 19,(ప్రభాతవార్త). ప్రజా సంతృప్తే సేవల్లో నాణ్యతకు గీటురాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు.సోమ వారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసంగి స్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని సకాలంలో నిబద్ధతతో పరిష్కరించా లని ఆదేశించారు. ప్రజా స్వామ్య పాలనకు నిద ర్శనంగా అర్జీల పరిష్కార సరళి ఉండాలన్నారు ప్రజల నుంచి స్వీకరించిన అర్జీ లను ప్రతి సమస్యకు పరిష్కారం నిబంధనల మేరకుచూపేలా అధికా రులు సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలన్నారు. అర్జీదారులకు నాణ్యతతో కూడిన సేవలు అందించి ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలలో విశ్వసనీయతను పెంపొందించాలన్నారు.అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించరాదని ఆయన స్పష్టం చేశారు.ప్రజాసమ స్యల పరిష్కార వేదిక కు హాజరైన అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం లభించేలా కృషి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. పీజీఆరచవతీచస్ అర్జీదారులతో సంబంధిత అధికారులు నేరుగా మాట్లా డాలని తెలిపారు. సరైన విధంగా ఎండార్స్మెంట్లు ఇవ్వాలని, అర్జీదారులతో మర్యాదపూర్వక ప్రవర్తన తో వ్యవహరిస్తూ మంచి ఫీడ్బ్యాక్ వచ్చేలా చిత్తశుద్ధి, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 160 అర్జీలు అందాయన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆరచవతీచ కే మాధవి, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, డి ఎల్ డి ఓ లు రాజేశ్వరరావు, వేణుగోపాల్ జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## లావేటి కుటుంబానికి ఆకుల వీర్రాజు పరామర్శ.

కడియం, జనవరి 19 ( ప్రభాతవార్త) మండలానికి చెందిన కడియం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కీర్తిశేషులు లావేటి విష్ణుమూర్తి కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. సోమవారం ఆకుల వీర్రాజు మరియు ఈలి గోపాలం విష్ణుమూర్తి కుమారుడు సీనియర్ నాయకుడు లావేటి రమేష్ కి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదుపరి విష్ణుమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారితో నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షునిగా నితిన్ ఎన్నిక పై పాలూరి హర్షం

కొత్తపేట, జనవరి 20, (ప్రభాతవార్త) భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షునిగా నితిన్ నబిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యా నందం బిజెపి కొత్తపేట మండల శాఖ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు జాతీయ అధ్యక్షుడు ఎంపిక కోసం నితిన్ నబిన్ ఒక్కరు మాత్రమే నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని పాలూరి తెలిపారు నితిన్ అభ్యర్థిత్వానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుంచి కూడా భారీ మద్దతు తెలుపుతూ నామినేషన్లు వేశారన్నారు ఇతరులు ఎవ్వరూ నామినేషన్ వేయకపోవడంతో జాతీయ రిటర్నింగ్ అధికారి కె లక్ష్మణ్ ఏకగ్రీవంగా నితిన్ ఎన్నుకోబడ్డారని పాలూరి తెలిపారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps